
ఆంధ్ర లక్ష్మీ
సహస్రము






విద్వాన్, వేదుల సత్యనారాయణ శర్మ

ఆంధ్ర లక్ష్మీ సహస్రము

814



కవి:

విద్వాన్, వేదుల సూర్యనారాయణ శర్మ

తొలినుడి.

లక్ష్మీసహస్రమును శ్లేషయమకచక్రవర్తి బిరుదాంకితుఁడగు "వేంకటాధ్వరి" యనుకవి సంస్కృతమున రచియించెను. ఈతని గురుఁడగు వేదాంతదేశికాచార్యుఁడు "పాదుకాసహస్ర"మను గ్రంథమున విష్ణుపాదుకలను వేయిశ్లోకముల నభివర్ణించెను. "లక్ష్మీసహస్రము"ను రచించి వేంకటాధ్వరి గురువునకుఁదగిన శిష్యుఁడనిపించుకొనెను.

వేంకటాధ్వరి విశ్వగుణాదర్శమను గ్రంథమున "విలోచ విభోర్యస్య విఖ్యాతే పుష్పవత్తయా। సాక్షాత్కర్తుం జగత్సర్వం। సనకోఽస్తి కథం హరిః॥ యని శ్లేషచమత్కృతిచే విష్ణువు నంధునిగవర్ణించెననియు, నా కారణమున కవి యంధుఁడయ్యెననియు, నంతఁగవి లక్ష్మీదేవిని వేయిశ్లోకముల నుతించి తిరిగి కన్నులఁబడెసెననియు లోకమున నొక ప్రథగలదు.

విశ్వగుణాదర్శమును మా బంధుగులు శ్రీ వేంకటరామకృష్ణకవులాంధ్రీకరించిరి. లక్ష్మీసహస్రము మాత్రమింతవరకను వదింపఁబడకుండుట నా యదృష్టవిశేషముగ భావించెదను.

సంస్కృతమున విభక్త్యంతాదుల శ్లేషచమత్కృతులుగల పట్టుల విశదమునకై మూలశ్లోకములఁగూడ ప్రకటించితిని.

ప్రథమ ప్రయత్నమగుటచే నెక్కడనేని ప్రమాదములుండవచ్చును. సహృదయులు సుహృదయమునఁదెలిపిన వానిని సవరించుకొనఁగలను. అచ్చటచ్చట ముద్రణస్ఖాలిత్యములు కొన్ని దొరలినవి. వానిని ముందుముద్రణమున సరిచేసుకొనఁగలను.

భాషామణి పత్రికాధిపతులు శ్రీ చెఱుకువాడ వేంకటరామయ్యగారు ప్రతిస్తబకమున నుండియు కొన్ని పద్యములను తమపత్రికలో మచ్చుతునుకలుగా ప్రకటించినందుల వారికెంతయు కృతజ్ఞుఁడను. అనతికాలములోనే సంపూర్ణగ్రంథమును పాఠకలోకమున కందఁజేయఁగలనని మనవి చేసుకొనుచున్నాను.

వేదుల సూర్యనారాయణశర్మ,
తెలుఁగు పండితుఁడు; బోర్డు హైస్కూలు, తణుకు.

అభిప్రాయములు

మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ
శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, రాజమహేంద్రవరము.

బ్రహ్మశ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు నేఁడు నా కడకు వచ్చి తాము విద్వాన్పరీక్షలోఁ గృతార్థుల మైతిమనియు వేంకటాధ్వరి రచించిన "లక్ష్మీసహస్రము" నాంధ్రీకరించితిమనియుఁ జెప్పిరి. విద్వానని చెప్పుటచేత వారియందు నా కంత గౌరవము కలుగలేదు. ఇప్పటివిద్వాన్, శిరోమణి పరీక్షలట్టి గతిఁగలిగించుటకుఁగారణములగు చున్నవి. కాని వారు తమ రచించిన గ్రంథమును వినిపించినంత వారి సంస్కృతాంధ్రసాహిత్యము తెల్లంబై వారి యందత్యంతగౌరవము కుదిరినది. సంస్కృత జ్ఞానములేనియాంధ్రజ్ఞానమును, ఆంధ్రకవిత్వమును రుచింపఁజాలవనుట సత్యదూరముకాదు.

ఆంధ్ర లక్ష్మీసహస్రగ్రంథము శర్మగారు చదువఁగాఁజాలపద్యములు వినియున్నాఁడను. వినినంతవఱకు నిర్దుష్టములుగా మృదుమధురములుగానున్నవి. ఇదివీరికిఁ బ్రథమప్రయత్నమైనను పాఠకుల కట్లు తోఁపింపక మనోహరత్వముం గూర్చుచున్నదని నాయభిప్రాయము. ప్రథమ ప్రయత్నమగుటచేత నెక్కడనైన నొకానొక యత్యల్పదోషము గానవచ్చిననది దోషముగా పరిగణింప నొప్పదనియు వీరి కవిత్వమనంతకాలము మిక్కిలి వన్నెకెక్కఁగలదనియు నేఁదలంచుచున్నాఁడను.

రాజమహేంద్రవరము
3—3—1935

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

శ్రీ సాగి వేంకట నరసింహాము పంతులుగారు యమ్. ఎ.
సంస్కృతపండితులు, గవర్న మెంటు ఆర్ట్సుకాలేజి రాజమండ్రి.

మీ శృంగార నళీయమునుఁగూడఁజూచినాను.

పసిఁడినిగ్గును, కప్పురపుఁదావియు, వెన్నెలలచలువయు, జుంటి తేనియలమాధుర్యమును, మందమలయానిలములమార్దవమును, పావనోదార గోదావరీప్రవాహ గాంభీర్యమును సహజముగఁ బ్రకటించు మీ కవిత్వమునకుఁ బండితాభిప్రాయములను పైపై మెఱుఁగులేలనో తెలియకున్నది.

ఇట్లు విధేయుఁడు,
సాగి వేంకట నరసింహాము.

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహాము పంతులుగారు,
రాజమహేంద్రవరం.

కాకరపఱ్ఱు గ్రామవాసులు బ్రహ్మశ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు తెనిఁగించిన "లక్ష్మీసహాస్రి" మను మహాకావ్యము నందలి పద్యములనూఱు నేను విని యానందించితిని. గ్రంథము తెనిఁగించినట్లుకాక స్వకపోలకల్పితమైనట్లుగా నాతికఠినమై రసవంతమై పండిత జనాదరణీయమైయున్నది. మూలమునందున్న కొన్ని శ్లేషలను కవి తెనుఁగులోనికిఁదెచ్చుట మిక్కిలి ప్రశంసనీయము. వేంకటాధ్వరి గ్రంథము తెనిఁగించుట మిక్కిలికష్టము. అయఃపిండమువంటి యా కావ్యము నీకవి మనోహరముగాఁదెనిగించి యాంధ్రసారస్వతమున కొక క్రొత్తయలంకారమునుఁదెచ్చెను. ఈకవియింక నిటువంటి గ్రంథములను రచియించి వాఙ్మయసేవ చేయుఁగాక.

రాజమహేంద్రవరము }
9—11—1937 }

చి॥ ల॥

కింకవీంద్ర ఘటా పంచానన, బాలసరస్వతి
శతావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు,

కడియము.

శ్రీ మత్పర దేవతాయైనమః

వేదుల సూర్యనారాయణశర్మ కృతమైన (ఆంధ్రీకృత) లక్ష్మీ సహస్రమునందు మచ్చుతునుకలుగా ముద్రింపించిన పద్యము లించుమించుగా నన్నియుఁజదివి చూచితిని. మిక్కిలి ధారాళమైన ధారతో మృదుమధుర పదరచనతో మనోరంజకత్వము గల్గించుచున్నది. కవి కిది ప్రథమ ప్రయత్నమేయైనను అట్లుండక చాలపరి పక్వావస్థయందున్న కవిత్వమువలెనే కనుపట్టుచున్నది. శ్లేషయమకచక్రవర్తి బిరుదాంకితుఁడగు శ్రీ వేంకటాధ్వరి లక్ష్మీసహస్రము నింతకన్న సులభముగ వేఱొకరు తెలిగింపలేరని నేనీ రచనముఁజూచి యనుకొంటిని. సంస్కృతమునందుఁగూడ కేవల సంఖ్యామాత్ర పూరకములగు నేకాక్షర యమకాదులను తెలిఁగించవలసిన యావశ్యకతలేదని వదలిపెట్టినట్లు గ్రంథకర్త చెప్పెను. ఆయన యభిప్రాయములో నేనేకీభవింతిని. సర్వవిధముల నీయన కవిత యీయనకేకాక యీయన నివసించు సుప్రసిద్ధాగ్రహారము కాకరపర్తికిఁగూడ ప్రఖ్యాతిఁగడింపఁగలదని నా దృఢ విశ్వాసము.

తూ॥ గో॥ జిల్లా కడియము
8—11—1937

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి
శతావధాని

లక్ష్మీసహస్రము

(మచ్చుతునకలు)

ప్రారంభస్తబకము

గీ. శ్రీగణేశాత్మజాతుని, శ్రీగణేశు,
సర్వవిఘ్నవినాశకు, శాంతు, భక్త
కామితార్థప్రదాయకుఁ గరము గొలుతు
కావ్యనిర్విఘ్నసంపూర్తికై సతంబు. 1

చ. అతిమదదూషితాంధనరపాదములన్ సువచోవిలాసనం
తతుల నుతించి చాలు, నొకదండము వారల కింక, నీదుసం
స్తుతుల నొనర్చి పాపభరశూన్యతఁ గాంచి యభీష్టసౌఖ్యవి
స్తృతుల నిహోర్ధ్వలోకముల నిమ్ముగఁ జూఱఁగఁ గొందు, శ్రీసతీ! 2

శా. వాణీజానిసుతుండు, వేదమయవాహాంబు, తల్పంబు గీ
ర్వాణేశ్వరనియంత, తమ్ముఁడు కళావంతుండు, నీ కేనొని
ద్రాణప్రజ్ఞఁ, సంస్తవంబులనినున్ రంజింపఁగాఁ బూనితిన్,
మాణిక్యాపణమందు గుంజలను నమ్మంబూనిన ట్లమ్మరో! 3

చ. ప్రవిమలగాత్రి! పండితపురందరరంజకమైన మత్కృత
స్తవము సహిష్ణుపామరముదంబునుఁ బొందకపోవుఁగాక, నేఁ
దిపురను దాసిఁగోరి, స్వరధీశుని కింపగు యక్షగానముల్
చెవిటిమనంబు రంజిలఁగఁ జేయఁగఁ జాలునె, యెన్నఁడైననున్. 4

చ. సరసిజవాసిని! నీ స్తవసంఘము మహోన్నతి కూపజాలమం
దరయుమిఁ గాలుజారి పడి యందు సిరితిగ, నేఁడు నేఁడు నేఁ
డ్వరికవి త్వద్గుణస్తవసుధారస మానఁగఁ బూనె; తింత్రిణీ
కరసవిశేషపాయి పులకండరసంబునఁ జొక్కురీతిగన్. 5

ఉ. కాలుసఁగన్ను లేదు, మఱి కన్నులచే వినలేను, శీర్షమం
నాలుఁగునైదునాళ్ళుసయితం గన; పుట్టను బుట్ట లేదు, నా
జాలము! యిట్టి నేను గొనియాడఁగఁ బూనఁగ నిన్ను భక్తజనం
బేల హసింపకుండు మది నిట్టిన భక్తులహార్ద్రశ్లోకరమ్మకున్. 6

ఉ. ఏతఱినైన ధాతృముఖు లెక్కువ యూహలుగాని, తల్లి! నీ
యాతతమైన సద్గుణమహాత్త్వము లెన్నెడువేళ, నేను నా
ధాతృముఖుల్ సమానమతిధారులమే. శశి రాత్రివేళలం
దోట్టితము గెల్చినన్ పగలు దోఁచు నెంపును నొక్కరీతి గదా! 7

చ. పటుతరసంస్తవంబులను వాక్పతి పొందుఫలంబె నాకు నుం
గటుతరసంస్తవంబులన కల్గును, తల్లి! యదెట్టులన్న (
స్ఫుటజపదానహోమములఁ బొందుమహోద్భుతవైభవంబు నే
యటుకులమాత్రమే పిడికెడాదృతి నిచ్చి కుచేలుఁ డొందఁడే 8

మ. అమరేశాదులు త్వద్గుణామృతము నిత్యం బాని ధన్యాత్ములౌ
కమలా! నేను భవద్గుణాబ్ధిగణముల్ మ్రింగని ధన్యుఁడన్, వి
య్యమరుల్ గ్రోలుదు రందునుండి యమృతాహారంబుఁ దృప్తిగ సా
రములో రెండును మూఁడుబిందువులమాత్రన్ దృప్తినిం జెందనే. 9

చ. ఇతరములైన కావ్యము లనెన్నియొ యున్నను తల్లి! యిద్దినీ
స్తుతగుణలేశమాత్రబుధతుష్టినిఁ బొందు సటంచు నెంతు నీ
పతిచరణాబ్జజాతయని భర్గుఁడు జాహ్నవి నుత్తమాంగమం
దతిముద మొప్ప మోయఁడె! మహత్తరతీర్థము లెన్ని యుండినన్. 10

లక్ష్మీసహస్రము

(మచ్చుతునకలు)

ప్రాదుర్భావ స్తబకము

ఉ. అక్కులశాబ్ధిలో జనన మందె మహాద్వయి నీమువెంట నం
దొక్కటి విష్ణువక్షమున నొప్పెను, రెండవదామహాంబు తా
నక్కజకంకణహస్తమున కందము సంఘటియించె లక్ష్మి ! నీ
ప్రక్కజనింపఁగాఁ గనిన భాగ్యమహోన్నతి గాదె వానికిన్. 11

సీ. సుమహోగ్రమాఘమునఁ జూచి గోదానామృ
తాన్నదానంబుల నమరఁజేసె
విబుధమాన్యుఁడయి వెలసెడు మఘువంతుఁ
నకు సత్త్రమాశ్వదానఁ బొసఁగె
సన్మార్గులకు మణిసంతానఫలవృక్ష
ములునాదిగలదానములను జరిపె
జడదాతయై నిన్నుఁ గన్నవాఁడైన సర్వజ్ఞ
నకు హితాంబుకదాన మొకఁడొసఁగె

గీ. నీజనకుఁడైన దుగ్ధాబ్ధిరాజు నిన్ను
పరమపురుషున కొసఁగెడుకొఱకు పరిణ
యవ్రతారంభదీక్షితుఁడైనవేళ
నలఘుసంపద్విధాత్రి, దుగ్ధాబ్ధిపుత్త్రి. 12

జేసె సదోషి వాలివధఁ జేసెను, నీసహవాసవా
కాసురుఁ ద్వాద్వ్యధాకరు దయాకరుఁడైకడుం

కం. ఉరుతర తావకతరుణా
తరణియె లేకున్న జన్మదారిద్ర్యభయం
కరరోగమరణయుతమగు
వరుణాలయ మేముదాటవశమే తల్లీ!

ఉ. హంసకులంబునన్ జననమందఁగ విష్ణువు క్రూ
ధ్వంసమొనర్ప; రాక్షసకృతంబగుదోషసహాస
ధ్వంసహాయందు నీవు ప్రభవంబొనరించితివమ్మ
ధ్వంసిని! పిల్లకబ్బుతనతల్లిగుణంబులె యంచు

ఉ. నీమదయారసమ్మ నెడునిమ్నగ యుచ్చపదస్థ
శాదుల వంకకుం జనక యాంసి నీచపదస్థులైన
స్మాదృశులం దపార మసమానముగాఁ బ్రవహి
గాదె తలంపఁగా నిది యకారణకారుణికా!

చ. అనుపమనిర్ణిమిత్తకరుణా! త్రుటియైనను నీవు
వెనుకొనకున్న నాతఁడవినీతుల తప్పుల సైఁచం
వనుగుణమైనయట్టులుగ నయ్యవతారములం
బలివడి చేరియుండు వనపాయినివై దయనన్

క. కరుణావరుణాలయ! భీ
కరసంసారాబ్ధి మునిఁగి కడనంటిన యీ
దురితాతిదురితు నను నీ
కరుణాతరణిన్ వెలార్చి కావుము తల్లీ!

మణి

లక్ష్మీసహస్రము

(మచ్చుతునుకలు)



కటాక్షస్తబకము

ఉ. కొందఱు పైఁడిపల్లకులఁ గూర్చొని యెంతయు వైభవంబు చె
ల్వొందఁగ సంచరింతురు ప్రభుత్వములై మఱికొందఱన్నయ
య్యందలముల్ వహింతురిట్టియాశ్చర్యపుజీవన మొప్పఁ దల్లిరో
యందుకుఁ ద్వత్కటాక్షవిషయా విషయత్వమె కాదె హేతువౌ.

ఉ. వేదతపస్సులఁ బాపఁ బృథివీపతులెందఱొ జాటురీతిఁ బ
ద్ధ్యాదుల సన్నుతించిన మహాపటుమంత్రములన్ జపించినన్
వాదములన్ జయించుచుఁ బ్రపంచముఁ జుట్టినఁగాని, కానిసం
పాదనఁ జేయలేఁడు త్వదపాంగనిరీక్షణ లేక యెవ్వఁడున్.

ఉ. 'శ్రీప్రియ' యంచు నయ్యలికసీమ విధాతలిఖించునట్టి య
య్యక్షరముల్ ప్రతిష్ఠగతిన్ రసి వానికి యుక్తవైభవం
బక్షయ మొంద నిత్తువలయబ్జజు బ్రాతయు సత్యమొందనీ
వీక్షణహూరభాగ్య మఱవీసమునోచినఁగాని తల్లిరో.

ఉ. ఓ హరిరాణి! లోకముల నొప్పుగ నేలెడి నీకటాక్షమే
దేహిపయిన్ సతంబును ప్రతిష్ఠిత మొందఁగఁ జేయు దట్టియా
దేహి జగద్ద్వయంబునను దేహిపదంబుఁ దొలంగిఁబించు ; సం
దేహ మొకింతయేనియును దీనికిలేదు తలంచి చూడఁగన్.

శ్లో. వికచకమలశోభా విభ్రమోద్భ్రాంతిసీమా
మధు మిహ సముపాస్యం తస్వతీ సుప్రసన్నం

శరదివ తవ వీక్షా శార్ఙ్గిణః ప్రాణకాంతే
శమయతి కిల మేఘాటోప ముజ్జృంభితాపం.

తే. గీ. స్వచ్ఛకమలానుభూతికి జననసీమ
యౌచునిక్కలుసదుపాస్యనట్లువిధుని
సలుపుత్వదపాంగశరదృతుసమయమెపుడు
జనని! యుజ్జృంభితాపమై తనరునట్టి
యాపదాటోపమును గడుసడఁచుఁగాత.

ఉ. అష్టమమందు దుర్గ్రహము లాశసిభూజులఁగూడి యుండినన్
కష్టదశన్విధాతయలికంబున నొక్కి లిఖించినన్ భవ
ద్దృష్టియొకింతనాపయిఁగదంచితివేని యవేమిచేయు; భ
క్తేష్టద ! మంచుబిందులు దినేశకరాబ్జము నోంపజాలునే.

ఉ. వానినుతింత్రుధన్యునిగఁ బండితులెల్లరు, వానిచేతనే
మానితమానువంశమతిమాత్రము, సద్గుణజాలమొందున
వ్వానినె, బుద్ధిమంతుఁడనవాఁడె, యరిందముఁడన్నవాఁడె, యె
వ్వానికి నీకటాక్షలవభాగ్యమొకించుక గల్గునమ్మరో !

శ్లో. దేవి ! దుర్గతమకా తవ వీక్షా
కాలికా దిశతి కాంచనవృష్టిమ్
తస్య సిద్ధ్యతి సుకీర్తి రుదంచ
ద్ధీరసస్యవిభవశ్చ తత స్స్యాత్

తే. గీ. నీయపాంగకాదంబిని, సన్నుఁడనెడు
మరువునసువర్ణవర్షంబు గురియదాన
నెక్కువసుకీర్తిగలుగు; నెంతేనిధైర్య
శాలియై తేజరిల్లు; నోజలజగేహ !

లక్ష్మీసహస్రము

([illegible] కణికలు)

[illegible] స్తబకము

చ. అనయము [illegible] మనమందు తాను చు
ల్కన [illegible] పెంపుచున్ [illegible] భావి [illegible] సా
ధన [illegible] యనగఁ దద్దయు సాగిన [illegible]
మని గనె మంధరాచలము మూఁపున తా ధరియించె సమ్మరో.

మ. మును తా [illegible] దనుజు రాఁ జొ [illegible] లో నెంచి, తా
మును నిన్ బెండిలి యాడగాఁ [illegible] బె చక్రాంతి చా
[illegible] గన్యాదానముం జేసె మ
[illegible] జానకీ!

ఉ. [illegible] గుభర్త యెవ్వఁ డని నీపతి [illegible] యుం
[illegible] నెంచు [illegible] ద్వాదశ్యయముఖ్య [illegible]
[illegible] నెంచి సంతసం
[illegible] దదీయమాతృ [illegible] సమ్మరో!

ఉ. [illegible] నీవు [illegible]
[illegible] గను [illegible] సంతసం
[illegible]
[illegible] జానకీ!

మ. [illegible]
[illegible]
[illegible] ఖండించి [illegible]
[illegible] శ్రీసతీ!

ఉ. మానధనైకజీవనులమధ్యను నగ్రణియయ్యు నేరికిన్
దానె శరణ్యుఁడయ్యు రఘుతల్లజు డొక్కనికోఁతినిన్ ద్వదీ
యానయనార్థమై శరణమందె నయారె! మహీసుతా రవం
త్తైనను లెక్కసేయరు ఫలార్థులు గౌరవలాఘవంబులన్.

ఉ. రావణుఁ జంపి నిన్నుఁ గొనిరాఁగ సహాయ మొనర్చు నంచు సు
గ్రీవునకున్ ముదంబు నొనరింప నినాన్వయవార్ధిచంద్రముం
డేవిధినైనఁగాని తన కెగ్గుఁ దలంపనివాలిఁ జంపి దో
షావృతుఁడై కళంకయుతుఁ డయ్యెను గాదె మహీశసూధవా !

మ. అలవైకుంఠపురంబులో శ్రుతులలో నమ్మౌనిరాణ్మానసో
జ్జ్వలసౌధంబులలో ఫణీంద్రునిఫణాచ్ఛాయాప్రదేశంబులో
పల సౌఖ్యాంబుధిఁ దేలు నిర్మలపరబ్రహ్మంబు నీకై శిలా
స్థలులం బండెను ఋశ్యమూకమున నోతల్లీ! కపీశార్థియై.

చ. ఎలమి నిజాగ్రజుండయినయింద్రుఁడు వజ్రముఘాత కోర్వఁగా
నిలువగలేనియట్టియవనీధరపంక్తులఁ బూడ్చె నంబుధిన్
వెలితిగ నంచు సోదరుఁ డుపేంద్రుఁడు దానికి శేషపూర్ణమున్
సలిపెను వానరాహృతరసాధరపంక్తులచేఁ ద్వదర్థమై.

మ. తనరన్ సేతువుఁ గట్టి నీకొఱకునై తా దాఁటె యబ్ధిన్ భవా
బ్ధిని దాఁటంజెడి రాముఁ డెల్లర స్వయంతీర్త్వాపరాస్త్రారయో
త్తనురీతుల్ సగరాన్వయస్థులకు క్రొత్తౌనే భువిన్ జాహ్నవిన్
జనకుల్ సద్గతిఁ జెందఁ దెచ్చి యొకఁ డీసర్వావనిం బ్రోవడే!

చ. ఘనముగ యుష్మదానయనకార్యధురంధరులైనవారికిన్
మణికనకాంబరాదిబహుమానములన్ బొనరించి సర్వముం
[illegible]డె నిర్వహించి యతిమాత్రబహూకరణార్హుఁడౌవిభీ
షణునకు నంబ! రంగము నొసంగెను రాముఁ డహో! విచిత్రమా.

మణి

లక్ష్మీ సహస్రము

(మచ్చుతునకలు)

మంగళస్తబకము

కం. మంగళకరముల కెల్లను
మంగళకర మైనదనుచు మన్నించెదరే
మంగళదేవత నయ్యది
పుంగవు భాగ్యంబు నెల్లఁ బ్రోద్దుఁ దలంతున్.

తే. గీ. ఎందు నైనను నీయంశ మించుకున్న
గడ్డిపరకయు మిగుల మాంగళ్య మొందు
శ్రీఫలము శ్రీతృణం బని చెలఁగునట్టి
బల్వదూర్వాదులే దీని నెల్లడించు.

ఉ. వర్ణగణాదిదోషపరివారమహాజలరాశి నుండి యు
త్తీర్ణ మొనర్చునంచు భవదీయశుభప్రదవాచకంబు న
త్యర్ణ మొనర్చుచుందురు తదీయకృతిప్రముఖస్థలంబులం
దర్ణవరాజరాజతనయామణి తత్కవిశిల్పకారకుల్.

ఉ. నీచరణాబ్జసేవఁ బ్రతినిత్య మొనర్చుటచే నమంగళా
శౌచయుతశ్మశానమున స్థాణువు నెప్పుడు నొందిరాడె శీ
తాచలరాట్కుమారిక సుధాబ్ధికుమారిక సర్వమంగళా
వాచక మొందె నన్న తెలుపన్ వలెనే యిఁక నీ మహత్త్వమున్.

సీ. పావనం బగు సుధావారాశి జనకుండు
కౌస్తుభాదులు శుభంకరు లనుజులు
దివ్యమంగళదేహ దేవాధిదేవుండు
భర్త శ్రీకార మొప్పారు పేరు

క్షేమంకరుఁడును ఛందోమయుం డగు పక్షి
వాహంబు పద్మంబు వాసగృహము
భద్రంకరుండైన బ్రహ్మదేవుఁడు పుత్రు
డాగమాంతంబు విహారభూమి
తే. గీ. ఇట్టి మాంగళ్యపరివార మెప్పుడు నొంది
యలరు మంగళదేవత వైన యట్టి
నీదు మాంగళ్య మేరు వర్ణింపఁ గలరు
భద్రపరివార ! అఖిలసంపద్వికార !
ఉ. మంగళవస్తురూప వవమాన మొసర్చిన నిన్ను నెంత యు
త్తుంగధనాళితోడఁ దులతూగుచు నున్నను కూడు గుడ్డ లే
కం గడుఁ గుందు ; ము న్నధికగర్వముచే మునిదత్తపుష్పమా
లం గరికంఠమం దిడి తలంగఁడె యింద్రుఁడు స్వర్గభూతికిన్.
తే. గీ. అరయఁ గుజుఁ డమంగళకరుఁడు మూఢుఁ
డయ్యు దఱచుగ నీయనుజుఁ డైన చంద్రు
సంగతిం జేసి యెప్పుడు మంగళాఖ్యుఁ
డగుచును బుధాగ్రగణ్యుఁ డౌ నహహా ? జనని !
తే. గీ. అంబ ! కూత్పత్తిమూలమా నబ్జనాభు
చరణకమలంబు నీశుభకరపుమేళ
నంబునఁ గపాలికిని శివత్వంబుఁ గూర్చు
నట్టి త్రిజగత్పవిత్ర జాహ్నవినిఁ గనియె.
తే. గీ. అంబ ! నీ రూపుతో సవర్ణంబుఁ గనుట
భద్రకర యాచుఁ దనరి హరిద్ర సతము
సూతులకు సుమంగళత్వం బొసంగు నన్న
నీదు మాంగళ్య మేమన నేర్చువాఁడ.

లక్ష్మీసహస్రము

(మచ్చుతునుకలు)



సౌందర్యస్తబకము

తే. గీ. తల్లి! కనులకుఁ జెవుల కద్వైతభావ
మొనరి నాలుకకును ద్వైత మొనరునెడల
నీనిరుపమావయవరామణీయకమ్ము
నేను వర్ణింపఁగాఁ గొంత నేర్తు నేమొ!

కేశవర్ణనము

ఉ. ఎంతయు నీవు నాదల వహించిననున్ మధుపౌఘమైత్రి న
త్యంత మొనర్చునార! చికురావళి; తల్లిరో! యిది యుక్తమా
నెంతగ నెత్తిఁ బెట్టుక వహించిన నమ్మలినైకసఖ్య మా
వంతయు వీడకుంట కుటిలాత్ముల నైజగుణమ్ము కావునన్.

తే. గీ. చామరము నీదు కేశపాశంబు తోడ
సామ్యమునుఁ జెప్ప నెట్లు? శ్రీశౌరిచేత
ప్రస్తుతులఁ గొన్న దిది తల్లి! పశువుచేత
నైనను పురస్కృతినిఁ బొందనట్టి దద్ది.

మ. సుమనస్తోమముతోడ నాహరి మనస్సుం గూడ నీ కేశపా
శమునం గట్టెద వీవు కావునన విస్తారంబు నామోదపూ
రమునుం బొందెను నమ్మనం బెపుడు నోరాజీవసంవాసినీ!
గమనింపన్ గుణవత్సహస్థితి గుణగ్రామంబుఁ జేకూర్పదే.

ఉ. లోకములోన నెచ్చట విలోకముఁ జేసినఁ జెట్టు నెప్పుడున్
మేకొనియుండి పుష్ప మటుమీఁద శలాటుఫలస్వరూపముల్
చేకొనుఁ జెట్టునుండి నెలిఁ జెందియుఁ ద్వత్కచసీమ మెట్టుటన్
నాకకుజప్రసూనము లహో! సఫలత్వము నందె శ్రీసతీ!

ఉ. అమ్మరో! భృంగపంక్తి త్వరయాఁగతి నీపరిణేతృనాభిప
ద్మమ్మును వీడి సంతతముఁ దావుల నెంతయు గుమ్మగుమ్మసన్
గ్రమ్మఁగఁ జేయు నీ చికురరాజినిఁ జేరెడు నిద్ది యుక్తమా
నమ్మధుసూదనుండు మధుపంక్తుల కెట్టు లభీష్టుఁ డయ్యెడున్.

చం. సలువుగ ముంగురుల్ చెదరి నాట్యమొనర్ప మనోహరమ్ముగన్
జెలగెడునట్టి నీ యలికసీమ పయోదధినుండి భూమికిన్
గలిగెడువేళఁ జుట్టుకొను నాచునుఁ గూడిన బాలచంద్రుఁగాఁ
దలఁచెద రెల్లవారును సతమ్మును నిందిర! పద్మమందిరా!

మ. స్థిరమౌ నట్లు తమస్సమూహములతో స్నేహంబుఁ గావించి యం
బరమందున్ తొలుమబ్బుతోడ నవినాభావంబునుం బొందుచోఁ
బరిపూర్ణంబగు చంద్రబింబ ముఖిలాంబా! నీలకేశాతి సుం
దరమౌ నీ వదనమ్ముతోఁ గడుసమానంబై విరాజిల్లెడున్.

ముఖవర్ణనము

తే. గీ. సదవనజ మమ్మరో నీదు వదనజన్మ
మొందఁగ మహాతపంబున యందు నిష్ఠ
నెంత తలక్రిందులై తపియించిన జన
వదనమే యగుఁ గాని త్వద్వదన మగునె!

చం. అరయఁగ నబ్జుఁ డబ్జముఁ ద్వదాననశత్రులె యైన వారి కొం
డొరులకు మైత్రి లేమిఁ గడు నోలమి నొందిరి, ధాత్రిలోఁ బర
స్పరము విరోధులై నెగడు వారు మఱెందరొ యైన నేమి యొ
క్కరుని జయింపఁ గూడ సరికారుగదే! భువనైకసుందరీ!

చం. జనని! త్వదాస్యకాంతి ధనసంచయచోరుఁడు చంద్రుఁ, డేమనన్
వనజగృహమ్ము తల్పుగడె నైచుక నీవు శయించువేళలన్
బసివడి సంచరించుచుఁ గవాటము నీ వెడయించ వేగ నా
యినుఘృణులందొ అస్తకుధరేంద్రవనమ్ములయందొ దాగెడిన్.

తే. గీ. స్వస్వరూపమునను, భవద్వదనరూప
మునను, ద్వివిధముగా శశి వసుధలోన
జనని! జనియించె; కనుక నే సార్థకంబు
రాజ దాల్చెడి యా ద్విజరాజపదము.

చ. అతిపరిశుభ్రభా సరసునం దసితోత్పల మట్టు లాసశా
పతి సదనప్రదేశమున వర్తిలు నట్టి కళంక మట్టు లా
యతముగ పద్మమందలరు నట్టి మధువ్రత మట్టు లంబికా!
సతతము నీదు మోమునను చక్కని కస్తురిబొట్టు శోభిలున్.

చ. తనరి జలేజమున్ శశియుఁ దల్లి సరోగసభోగతానిన
స్థానము లొసఁగి యెంతయు ముదంబునఁ ద్వన్నయనాస్యజన్మలన్
గని, సరిహద్దుగట్టులుగఁ గన్బొమ లుంచి వసింత్రు; తత్స్థిత
స్థానములందునున్ సహజశత్రుత వీడ రదేమి చిత్రమో!

చ. శ్రుతులను దాకు నీకనులఁ జూచి ముఖంబునుఁ గూడ నివ్వి యా
తతముగ నాక్రమించు నని తద్ద భయంపడి జాణయైన యా
శతధృతి హద్దురాళ్లుగను స్థాపనఁ జేసెనొ యేమొ పేరి స
న్నుతముగ నీదు కన్బొమలు పెంపుగ; నో జగదేకమోహినీ!

మ. ఆననబింబదానసశశాంకకరాదినుచి రత్యంతతంబు నెవ్వానిఁ గిం
కినుకై గొల్తునో యట్టి యా హరియె నీ కన్బొమ్మయుగ్మమ్ముగాఁ గిం
కినుకన్ దాల్చెను నిత్యమున్ సహాహా! వక్రత్వాంచితుఁ ధాత్రి సం
హరిణమునన్ గింకరులై భజించెదరుగాదా! ఖ్యాతి నో యంబికా!

ఉ. హారిణి త్వదక్షిచే విజితయై శరణొందెను రాజు నాతఁడా
హారిణిఁ జూచి, యాస్యజితుఁడై తన మండలమున్ ద్యజించి తా
శరణముఁ జొచ్చె మద్గవిభుఁ జయ్యన నాతఁడు హాస్తమస్తకాం

తరములఁ వాసిఁబూని యెటఁ దారసమయ్యెదొ యంచు భ్రాంతుఁడై
తిరిగెఁ బ్రవృత్తి నిప్పటికిఁ దిగ్గెను ; తల్లి ; మహేశుఁడయ్యునున్.

ఉ. అమ్మరొ ! ముచ్చిలెన్ కువలయంబు త్వదంబక కాంతి నంచు రో
షమ్మున రాజు దాని వికచంబుగఁ జేయుటఁ జూచి యట్టి చౌ
ర్యమ్మునె తామునక్ సలిపినంములకున్ క్షమియింపు మంచుఁ దా
పమ్మున రాజు పాదములఁ బట్టు చకోరము దిక్కు లేసిదై

చ. తను వసుతస్కరమ్ము లగు తత్కువలమ్ముల కాశ్రయమ్ములై
యమరుట నీదు కర్ణముల నంబకముల్ కబళించుఁ దల్లి ! కో
పమున; సమర్థు లౌ జనుల పట్ల విరోధమె కీడు గాదు ప
క్షము సహాయించి వారి రిపుసంఘముఁ జేర్చుట కూడ కీడెగా

చ. ఘనివడి నీదు నేత్రమధుపమ్ములు త్వన్మధురాధరామృతం
బనయముఁ గ్రోలఁగాఁ బయన మై నడిత్రోవను నాసికాఖ్యచేఁ
దనరెడు చంపకంబుఁ గని దానిని దాటఁగ లేమి నిష్టసి
ద్ధినిఁ గనలేక చంచలతఁ దిర్గుఁ గటా ! తరళాంబుజేక్షణా !

ఉ. అంబ ! త్వదాననమ్మ్ముతిసుధాంబుధిలో భువనైకజీవనా
లంబము లౌచు నీదు కనులన్ మిష వర్తిలు రెండు దివ్యమ
త్స్యంబులు వానికంటెఁ గడు తక్కువ లౌటను విష్ణునేత్రమీ
నంబుల క్రిందిఁ వేయు నిది నైజమొకో ఝషజాతి కెంతయున్

చ. మునుము భవద్వతంసకుసుమం బను నట్టి ఫిరంగి కర్ణికా
వరణమున కుద్య్యభాగమునపై శ్రుతివేదిక నిల్పి తల్లి ! యు
య్యురణమనోజ్ఞదీప్తిశిఖి నంటిన తాంబ్రదగుండ్లఁ బారుచేఁ
గనము భవద్భ్రుదీశ ధృతికంటకములను విదళించు తీక్ష్ణతన్ ॥

మ. ఉత్సుంగ దన్ యజమానుఁ ... భృంగాధ్వర్యుఁ డోయంబికా
ంతేనాల్మిష్టుల నిండు త్వచ్ఛ్రుతిసువర్ణవ్రజ్వలత్కుండలా

తత్తద్వహోపవాసపలకుండ మందు హరి హృద్ధైర్యంబు హవ్యంబు హోం
కృతులన్ మంత్రములన్ ప్రదక్షిణవిధిన్ గీర్తించుచున్ వ్రేల్చెడిన్

సీ. తనరారు ముత్యాల తారతళ్యంబులే జలజల ప్రవహించు జలముగాగ
కెంపారు రతనాల యొప్పుని కాంతులే చక్కనౌ చెంగల్వ చాలుగాగ
హరువారు నీవిభుతరళేక్షణంబులే యటసంచరించుమత్స్యములుగాగ
నలువారు నీలాల నైగనిగ్యంబులే రమణీయనీలోత్పలములు గాగ

తే. నీ నలరి సర్వశ్రమాపహం బగుచు నొప్పు
నట్టి భవదీయ తాటంక మను తటాక
మును భజించెద నేను ప్రొద్దున నె లేచి
యనుదినంబును గూడ నోయబ్జనిలయ !

చ. కన, భవదీయనాసికను కంబము గా నిలఁబెట్టి దానినిన్
కనుబొమ లన్న పగ్గముల గాటముగా బిగఁదీసి కట్టి యో
జనని! యనంగుఁ డన్ మిపుల సాధకుఁ డో నొక దొమ్మరీఁడు తా
ననయము దానిపైనిఁ గడు నద్భుతరీతిగ నాట్యమాడెడున్

క. కలువలరాణి ! నీదు నసఁ గ్రాలెడు ముత్తియ మన్నయట్టి రో
వెలఁదుక మందహాస మను వెల్లని పట్టుపుటంబుఁ గట్టి లో
నలరి, సమీరనర్తకుఁడు హంగు నొనర్పఁగ నాట్యలీలలన్
జెలఁగి కరంచు నీదు విభుచిత్తము నెంతయు మెత్తమెత్తగన్

క. భవతీరదనాళిసము
ద్భవతీవ్రప్రభల భవతి భాతిగఁ దగు నా
భవతీహాసజ్యోత్స్నిక
భవతిమిరముఁ బాపి మమ్ముఁ బాలించుఁ గతన్.

ఉ. నీ యధరంబు సం దతివిసిర్మల మా దరహాసమన్ మిషన్
తీయని యా సుధారసము తెల్లముగాఁ గనుపట్టు నో సుధా

తోయధిపుత్రి! యీరసముతో మిళితమ్మయి నీ చటూక్తులా
హా! యతిమోదమున్ గొలుపుగా! మధువైరికిఁగూడ నెప్పుడున్.

వాగ్వర్ణనము

తే. గీ. అంబ! మృద్వీక మృద్వీకారంబె యయ్యె
యరఁటి రుచి చెడె; కండచక్కెరయు చప్ప
బడియె, తేటులచే మైల బడియె మధువు
నీదు వాఙ్మాధురికి సాటి నిలువలేక.

చ. చెఱకు భవద్వచోరసవిశేషము దొంగిలి స్వీయగర్భకం
దరమున నెంతొ గూఢముగ దాచెఁ గాసనె గాన్గులోపలన్
గరము తపించి పిప్పియయి క్రక్కెడు తద్రస మెల్లఁ దల్లిరో!
విరివిగ మర్దనంబు గుణవృద్ధికి మూలము గాదె యారయన్

ఉ. పాలసముద్రమం దమృతభానుసుధాతతి గ్రుమ్మరించి స
మ్మేళ మొనర్చి తల్లి! యటుమీఁదటఁ దియ్యని యిక్షుదండమున్
జోలిచి కవ్వమట్టులుగఁ జొత్పనఁగన్ గలకొట్ట నాపయిన్
దేలిన వెన్న గూడ భవదీయచటూక్తుల ముందు తిక్తమా

తే. గీ. అంబ! యధరంబు క్రొందలిరాకు గాగ
పొలుపుఁ జిలికెడు దంతముల్ పుష్పములుగ
రమ్యభాషితముల మకరందములుగ
సరయుదును నీవు మాధవి వౌటఁ జేసి

తే. గీ. భవహారణ మైనయట్టి నీవాక్యఫణితి
కాలకంఠాభిలాపముం గెలిసేయుఁ
గాక; శ్రుతిమధురమ్మయి క్రాలెడి యది
శుకముఖాలాపముల కెటుల్ జూపు దొసఁగు!

తే. గీ. పాలకడలికి గారాబుపట్టి వసృత
దీధితికిఁ జెలియాలవు మధురాధిపతికి
నెయ్యపుంజక్కి వైనపట్టపు నీ సుభాషి
తేనియలకు నంబ! కదళీఫలంబు తులయె!

తే. గీ. ఆదిలో రూపయుక్తమై యలరు ద్రాక్ష
యొకపుడు సుమనోఽనయాస్థితి నొకప్డు సిత
వర్ణమై, సగ్రసమయుక్త సుధయుఁ దల్లి!
నీదు వాక్సుధారసిక సాటి నిలువఁగలవె?

చ. సతతము మహాపరాధముల సల్పుచునుండిన నైననున్ దయా
మతి మహిఁ బ్రోవ మాధవుని మాపయిని న్సదయున్ బొన
తతము చటులక్తులం బలికి తద్ద శ్రమంబడి యెట్టివారు న
య్యాశరీరసజ్ఞ నంబ! శరణందెద మోక్షపదాభికాంక్షినై.

తే. గీ. వాగధరబింబములు నీ వదనమందు
సమ్మతములు రెండు జనియించె; నందు మొదట
దాసవర్ణంబు నేకలాలితంబు; తల్లి!
లాలితవర్ణంబు సంతోషపాలితంబు.

తే. గీ. బింబమును కోష్ఠమునకును భేద ముడిపి
సాధువదవర్తనులు సంధి సలుప నప్పు
డంబ! నీ యోష్ఠ మగ్రవర్ణంబు బింబ
మునకు నిడెఁ, దదనంతవర్ణమును దొలంచె.

తే. గీ. మానులకు నమృత మొసంగెడు మాధవుండు
తానె యమృతోపమాన నాదానఁ గొలువ
నో, యలఁగనోత్తరము భవదోష్ఠ మధర
మనుట యంబ! విరోధిలక్షణ కాదె?

281

వక్షోజవర్ణన

తే. గీ. ఓజననీ! నీ కుచయుగంబు పయోధరము లని
యందురు రసికవరులెల్ల నౌర! బ్రహ్మాండబాల
కావళికి జీవ మొసఁగుచు పయస్సు నాని
నుండి యీ యుగ్మ మంబ సార్థకముగఁ గాదె?

శా. తేఁకలో నున్న సుధాఘటాళిఁ గలశద్వంద్వంబు లోకైకర
క్షణార్థై నీజనకుండు నీయెడ స్తనాకారంబునన్ నిల్పె నో
జననీ! యందలి పాలఁ దృప్తిగను నాస్వాదింపఁగాఁ దెల్లఁబా
ఱిన యబ్జాసను నాల్కు నాఁటను మహాతెన్ వాణియున్ గోరిగన్.

తే. గీ. ఘంటశాలాఖ్యు డంగజప్రాజ్ఞ నేయుఁ
దలఁచి పుణ్యాహవాచనకలశము లని
యంబ! నీ కుచయుగమును నవాక్షతముల
చే నలంకార మొనరఁగాఁ జేయుచుండు.

తే. గీ. అంబ! నీ స్తనభూభృద్యుగంబ యౌరా!
యెంత యౌన్నత్య మందెనో! యీ చరాచ
రాళి కీశ్వరుఁ డే చక్రి యరసి తక్ష
ణంబె యవ్వానికిఁ గరార్పణంబు సేయు.

తే. గీ. అంబ! బ్రహ్మాదిజనకము లౌట నీదు
స్తనము లవి హిరణ్యాచల సంపదలనుఁ
జెందుఁ; గనుకనె యా నరసింహమూర్తి
సలుపు నచ్చటనే నఖక్షతము లెపుడు.

తే. గీ. త్వత్కుచంబుల సడిసి ముత్యాల సరులు
గండుతుమ్మెద నూగారు తుండ, మహా
మత్తగజరాజకుంభ సమానము లను
కవుల నుడులను దృఢపఱుపఁ గాదె జనని!

తే. గీ. త్వత్కుచంబుల కంబ! మిత్రంబులైన
యట్టి కుంభములను శిర మందుఁ దాల్చు
చుండె నని కాదె యల గజేంద్రుండుఁ వేడఁ
దక్షణాన రక్ష సేసె నధోక్షజుండు.

తే. గీ. అంబ! నీ సోదరుఁడు విరహంబు మాపఁ
గూర్చుచున్నాఁడు: తన కిది కూడ దనుచు
గట్టిగాఁ జెప్పు మని కాచ నక్తమున
చక్రవాకంపుజంట నిన్ సతత మొందు.

తే. గీ. అంబ! త్వాదృక్కుచాగ్రంబు లందుఁ
దనరి మిసమిసలాడు ముత్యాల పేరు
లల్ల బంగారుకొండపై నవఘటించు
రిక్కగమితోడ నెప్డు నెకసక్కె మాడు.

బాహువర్ణన

చ. జననీ! భవచ్ఛరీర మను చక్కని యావలరాజుతోటలో
గనఁగాన నా భుజంబు లనఁగాఁ దగు రెండిటి మల్లెతీవలన్
ఘనతరమైన చిత్రము దగన్ ఋతుభేదము లేక యెంతయున్
బెనుపు వహించు నవ్వెపుడు వ్రేళ్ళపురాకుల గోరుపూవులన్

తే. గీ. పైఁడికంకణముల నాటఁబడిన యింద్ర
నీలమణిదీధితులఁ దేలి నీ కరములు
నాచు మేలుసుఁగొనిన దోబూచులాడు
కమలములఁ బోలె మిగుల రంగారు; జననీ.

తే. గీ. అంబ! సర్వార్థదాయి యైనట్టి నీదు
హస్తమే కాదు కల్పవృక్షాధికంబు
ఎవఁడు నీ దాసమున కర్హుఁ డవునో, వాని
హస్తముం గూడ కల్పద్రుమాధికంబె.

లక్ష్మీసహస్రము

(ముద్రితమునకలు)

వదాన్య స్తబకము.

తే. గీ. రసనలను రెంటఁ గాని, నేత్రములు మూఁటఁ
గాని, ముఖముల నాల్గింటఁ గాని, నాల్గు
కరములను, గాని కల్గుచోఁ గవులు నీవ
దాన్యతను నుంత వర్ణింపఁ దగుదురమ్మ!

తే. గీ. జనని! వననిధిఁ బుక్కిటఁ గొనిన వాఁడు,
దాని దూకినవాఁడును, దానియందు
నిరతమునుఁ బండు వాఁడును, నీవదాన్య
మొనర నుతియింపఁ గలరొ లేరో! యెఱుంగ

చ. ని[illegible] వెనుకొంచుఁ బాల్కుటిలికి జయించిన యంతమా
తనె జగదంబ! లుబ్ధకవతంసుఁ డొకండును వేఱొకండు [illegible]
ట్టును, పసరంబొకండును గడుం గడు దానగుణంబుచే [illegible]
ద్ధినిఁ గనగల్గెనింక భవదీయ వదాన్య మహత్త్వమెట్టిదో

. ఈవు వదాన్యశీల వసియించ దొక చిత్రమె! యో రమా[illegible]
యీవు వసించుచోటున నె యుండుట లేదను మాట లేదు[illegible]
భావన సేయ; నేమన భవన్నిరతస్థితి గేహభూమియౌ!
నా వృషభాద్రినాథుఁ డఖిలాశ్రితకామితదాయి యౌఁ [illegible]

. మొగము ముడుంచుకొంచుఁ గడు పోటుగు మాటలఁ [illegible]

బాగ తెగయంగ రోషపరిపూరితుఁడౌచు హిరణ్యదాన
దగ నొనరించు నీ పతివదాన్యత కేమి యటుండనిమ్ము[illegible]
[illegible]గదభిసంధ్య దాన మతిసత్కృతిపూర్వము సంస్మరించెద[illegible]

తే. గీ. ఇహమునసంపదను, పరమందు నెట్లు నేను
యాచకావళి వలెఁ, బిశాచాళి వలెనుఁ
దిరుగకుండుదునో యట్టి దివ్యవిభవ
మొసఁగు ; మో తల్లి ! నీ దయ యొసఁగ మొసఁగ.

ఆ. వె. నిరుపమానదాననిధి నీవె యఖిల విభ
వలయుఁ గాని ; తల్లి ! కలుము లొసఁగ
వట్టి యున్నతతనుఁ బడసి యుత్తమమైన
దానవారితరువు తగదు తగదు.

తే. గీ. పలమొ గొనఁగెను శిబిచక్రవర్తి తొల్లి
కలనె యొసఁగెడు నా శ్రితకరుఁడు తల్లి !
నీరమును బడ మొసఁగును నీవాకోరు
కొనినదానికిఁ బదిరెట్లు కూర్తు వహహా !

సీ. స్వర్గతరువును నీకు సాటి సేయుద మన్న
చూడఁగా నెంతయో సుమిత మద్ది
ఘనుని నీ కెన గాఁగఁ గల్పించెద మటన్న
తలఁచి చూడఁగ నల్పదాత యతఁడు
కర్ణుని నీతోడ గాను సేయుద మన్న
పరికింపఁగ నపార్థకరుణుఁ డతఁడు
బలిచక్రవర్తి నీ ప్రతి సేయుద మటన్న
తలఁచి చూడంగ కుదాత యతఁడు
నీ ప్రాణనాథునే నీకుఁ బోల్చెద మన్న
యరసి చూడ హిరణ్యాహారి యతఁడు

తే. గీ. తక్కుఁ గలవారి మాటలఁ దలఁప నేల
నిరుపమం బగు వితరణానిరతి యందు
నీకు నీవే సమాన వో నిఖిలజనని!
ఏరు నీ సాటి వారలు లేరులేరు.

ఉ. అన్నివిధంపుసంపదల నప్పటి కప్పుడ సంఘటించు ని
న్నెన్ని భజించువారు భువనేశ్వరి! కన్నుల నెత్తిఁ గల్గుచున్
మన్నను మిన్నునున్ గనక మత్తిలి యందఱఁ గేలిసేయు నా
చెన్నఁటి యల్పపుందొరల చేరరు, చూడరు కోరి కన్నులన్.

చ. సరగున నీప్సితం బయిన సంపదఁ గూర్చెడి నీవు గల్గ నే
మొఱ కిఁక రాచదయ్యముల మ్రొక్కి భజింతును! తల్లి ? పూర్ణ
భరఫలనమ్రమై యెదుట నర్తిలు సాలము వీడి కంటకా
కర మగు తుమ్మచెట్టుఁ గుతుకంబునఁ జేరుదు రే ఫలార్థులై.

తే. గీ. ఇహపరంబుల సర్వసమృద్ధిఁ గూర్చు
నీ పదాంబుజసేవనే నే నొనర్తు
నెంతవారల నేసియు నీసడించు
ధనమదాంధుల కెప్పుడేఁ బ్రాసపడను.

చ. అరయ నొకింత యేని స్తవనార్హగుణంబు లేని నీచభూ
వరుల గుణప్రకాండులుగ వాకొన నీహ నొనర్పఁ దల్లిరో!
నిరుపమయు న్నిరూహ్యయు ననిర్వచనీయయు నై నయట్టి నీ
పరమగుణాళి వాకొనుదు వారక సంగుళ మేసిఁ జేరఁగన.

